01ATP25F_01ATP25F.qxd 25-09-2025 PM 11:07 Page 1



అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శుక్రవారం 26 సెప్టెంబర్ 2025 పేజీలు : 04

# పసుపుపచ్చ రంగు కాత్యాయిని అమ్మవారికి ఎంతో ఇష్టం.. ఆనందం...శుభ ప్రదం

- దసరా ఉత్సవాల్లో భాగంగా 4 రోజు కాత్యాయిని దేవి అవతారం
- మహిళా మంత్రులు, ఎమ్మెల్యేలంతా పసుపు రంగు దుస్తులు ధరించి అసెంబ్లీకి హాజరు






పసుపురంగు దుస్తులతో అసెంబ్లీ సమావేశాలకు హాజరైన అనంతపురం మహిళా ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

**అనంతపురం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త బ్యూరో**

దేవి నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా నాలుగవ రోజు గురువారం శ్రీ కాత్యాయనీ దేవి ఆరాధన సందర్భంగా రాష్ట్ర మహిళా ప్రజా ప్రతినిధులందరూ గురువారం పసుపు రంగు దుస్తులను ధరించి అసెంబ్లీకి హాజరయ్యారు. నవరాత్రి వేడుకల్లో భాగంగా పసుపు రంగు దుస్తులు ధరించడం వల్ల సంతోషం, ఆనందం, శుభం లభిస్తాయని మన పూర్వీకులు చెప్పిన మాటలను ఇప్పటి మహిళా ఎమ్మెల్యేలు అక్షరాల పాటించించారు. శరన్నవరాత్రులు సందర్భంగా నిత్యం అమ్మ వారికి ఇష్టమైన రంగుల్లోనే మహిళా మంత్రులు సవితా, గుమ్మడి సంధ్యారాణి, ఎమ్మెల్యేలు పల్లె సింధూర రెడ్డి పరిటాల సునీత బండారు శ్రావణి మిర్యాల శిరీష దేవి, గల్లా మాధవి, రెడ్డప్పగారి మాధవి, భూమా అఖిలప్రియ, అదితి విజయలక్ష్మి, నాగ మాధవి, గౌతు శిరీష, దివ్య, గౌతు చరిత, చౌడేశ్వరి, పసుపు రంగు దుస్తులు ధరించి అసెంబ్లీ కి రావడం అందరిని ఆకట్టుకుంది. ఇలా రోజు మహిళా ఎమ్మెల్యేలు క్రమం తప్పకుండా దుర్గా దేవి నవరాత్రుల సమయంలో ఇష్టమైన దుస్తుల్లో అసెంబ్లీకి హాజరుకావడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని ఈ మహిళా ఎమ్మెల్యేలు పేర్కొన్నారు.

# ఎమ్మెల్యే దగ్గుపాటి పేరుతో సోషల్ మీడియాలో ఫేక్ అకౌంట్లు

- టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యే సోషల్ మీడియా టీం
- ఎమ్మెల్యేపై కుట్రలో భాగంగా ఇలా చేస్తున్నారన్న సోషల్ మీడియా టీం
- వెంటనే వారిని గుర్తించి.. తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి




**అనంతపురం సెప్టెంబర్ 25 ప్రభాతవార్త**

అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పై గత కొన్ని రోజులుగా చేస్తున్న కుట్రలు ఆగడం లేదు. తాజాగా ఆయన పేరు మీదుగా సోషల్ మీడియాలో ఫేక్ అకౌంట్లు సృష్టించి పోస్టులు పెడుతున్నారు. దీనిని గుర్తించిన ఎమ్మెల్యే దగ్గుపాటి సోషల్ మీడియా టీం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఇవాళ ఉదయం ఎమ్మెల్యే కార్యక్రమాలు ట్విట్టర్ లో పోస్ట్ చేస్తున్న క్రమంలో ఈ ఫేక్ అకౌంట్లు కనిపించాయి. వెంటనే గుర్తించి సోషల్ మీడియా టీం సభ్యులు విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. నకిలీ అకౌంట్ ద్వారా పెట్టిన పోస్టులను ఎమ్మెల్యే పరిశీలించిన తర్వాత అవి తన పోస్టులు కాదన్న విషయాన్ని ప్రజలకు తెలియజేయాలని సూచించారు. దీంతో సోషల్ మీడియా టీం సభ్యులు ప్రజలకు, కార్యకర్తలకు ఈ సమాచారాన్ని తెలియజేశారు. అనంతరం ఈ విషయంపై టూటౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఒరిజినల్ ట్విట్టర్ అకౌంట్ ..Prasad Daggupati PrasadDOfficial గా ఉందని.. కానీ "Daggupati Prasad Prasadoficial అని ఫేక్ ఐడీ క్రియేట్ చేసి అందులో సంబంధంలేని విషయాలను పోస్ట్ చేస్తులు చేసినట్లు సీఐకి వివరించారు. ఉద్దేశ్యపూర్వకంగానే గొడవలు సృష్టించడానికి ఇలా చేస్తున్నారని తెలిపారు. వెంటనే ఫేక్ అకౌంట్లను తొలగించి వీటిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఫేక్ ఐడీ నుంచి వస్తున్న పోస్టులకు ఎమ్మెల్యేకి ఎలాంటి సంబంధం లేదని వారు స్పష్టం చేశారు. వీటిని ఎవరూ నమ్మవద్దని ప్రజలను, టీడీపీ కార్యర్తలను కోరారు. ఇటు పోలీసులు కూడా ఈ నకిలీ అకౌంట్లు క్రియేట్ చేసిన వారి కోసం దర్యాప్తు చేపట్టారు.

# కాత్యాయని రూపంలో దర్శనం ఇచ్చిన అమ్మవారు



దసరా ఉత్సవాల్లో పాల్గొన్న జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజ

**అనంతపురం వైద్యం సెప్టెంబర్ 25 ప్రభాతవార్త**

అనంతపురం అర్బన్ బ్యాంక్ ఆధ్వర్యంలో నిర్వహిస్తు న్నదసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నాలుగవ రోజు శ్రీ కాత్యాయని దేవి రూపంలో దుర్గాదేవి భక్తులకు దర్శనమిచ్చారు.

ఈ ఉత్సవాల్లో గురువారం జిల్లా పరిషత్ చైర్మన్ బోయగిరిజమ్మ ముఖ్య అతిథిగా హాజరై పూజల్లో పాల్గొన్నారు ఈ సందర్భంగా బ్యాంకు పాలకవర్గ సభ్యులు సిబ్బంది ఆమె ను ఘనంగా సన్మానించారు. అనంతరం మాజీ మేయర్ స్వరూప దసరా ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవీ నవరాత్రుల్లో భాగంగా అనంతపురం అర్బన్ బ్యాంకు వారు నిర్వహిస్తున్న ఉత్సవాల నిర్వహించడం శుభ పరిణామమని అందులో నన్ను కూడా భాగ్యస్వామ్యం చేయడం నా అదృష్టమని ఆయన తెలుపుతూ పాలకవర్గం సిబ్బంది కలిసి ఈ వేడుకలు అంగరంగ వైభవంగా ఏర్పాటు చేయడం ప్రశంసనీయమని బ్యాంకు కేవలం వ్యాపార లావాదేవీలే కాకుండా సంస్కృతిని ఆధ్యాత్మికలని పరిరక్షణలో భాగంగా ఇలాంటి వేడుకలు నిర్వహించడం అభినందనీయమని ఆమె కొనియాడారు. మరి ముఖ్యంగా మహిళలకు ప్రత్యేకంగా బంగారు కొనుగోలు కోసం మహాలక్ష్మి పథకం ద్వారా బంగారు కొనుగోలు చేయడానికి బ్యాంక్ అందిస్తున్న సేవలపై ప్రత్యేక అభినందనలు తెలుపడం జరిగింది. సాయంత్రం నిర్వహించిన సాంస్కృతి కళా లహరి డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో మాస్టర్ హరి ప్రసాద్ శిష్య బృందం అద్భుతంగా నృత్యాన్ని చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో బ్యాంకు వైస్ చైర్మన్లు మాగిశెట్టి చంద్రశేఖర్ వడ్డేమని అర్బన్ బ్యాంక్ పాలకవర్గ సభ్యులు గోల్డ్ బాషా చింతా భాస్కర్ రొల్ల భాస్కర్ అనిల్ నాయుడు, పుల్లప్ప, ప్రముఖ వ్యాఖ్యాత యాంకర్ రమేష్, బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీకి రాజీనామా యోచనలో మంజుల వెంకటేష్ ?

- గత కొంతకాలంగా సీనియర్లతో చెడిన సంబంధాలు - తన ఎదుగుదలను ఓర్వలేకపోతున్నారని ఆవేదన


**గుంతకల్లు, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త**

బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు మంజుల వెంకటేష్ భారతీయ జనతా పార్టీ (బీజేపీ)కి రాజీనామా చేయనున్నట్లు విశ్వసనీయ సమాచారం. గత కొంత కాలంగా పలువురు బీజేపీ నాయకులతో ఆయనకు సంబంధాలు చెడిన ట్లు తెలుస్తోంది. ప్రధానంగా దసరా ఉత్సవాలను పురస్కరించుకొని స్థానిక కన్యకాపరమేశ్వరి దేవాలయం ముందు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగిం చడంతో వివాదం మరింత ముదిరింది. నిర్వాహకులు దుర్గామాత ప్రతిమల కన్నా ప్రకటనలకే ప్రాధాన్యత ఇచ్చారని ఫ్లెక్సీలను తొలగించడం తెలిసిందే. దీంతో వారిపై ఈ నెల 21న వన్ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదై యింది. ఈ విషయం ఆర్య వైశ్య సంఘం నాయకులు సీరియస్‌గా తీసుకోవ డంతో బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షులు సంధిరెడ్డి శ్రీనివాసులు కలగజేసు కున్నారు. బుధవారం రాత్రి ఆర్యవైశ్య సంఘం నాయకులకు మంజుల వెంక టేష్ చేత క్షమాపణలు చెప్పించాలని ప్రయత్నం చేసినట్లు సమాచారం. అయితే తాను ఎలాంటి తప్పు చేయలేదని కేవలం అమ్మవారి ప్రతిష్ట కోసమే అలా చేయాల్సి వచ్చిందని క్షమాపణ చెప్పనని తెగేసి చెప్పినట్లు తెలిసింది. దీంతో ఆయనే వారికి క్షమాపణ చెప్పినట్లు తెలుస్తోంది. ఈ విషయాలపై ప్రభాతవార్త మంజుల వెంకటేష్‌ను సంప్రదించగా జరుగుతున్న పరిణామాలు తనను కలిచి వేశాయని చెప్పారు. తల్లి లాంటి పార్టీకి కొందరు తనను దూరం చేయాలని చూస్తు న్నారన్నారు. అయినా తాను పార్టీ సిద్ధాం తాలకు కట్టుబడి ఉంటానని పేర్కొన్నారు. పార్టీలో తనకు వస్తున్న గుర్తింపును కొంత మంది నాయకులు ఓర్వలేక అనవసరపు అభాండాలు వేస్తూ మానసిక వేదనకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తప్పు చేసినట్లు తేలితే పార్టీ క్రమశిక్షణ చర్యలకు సిద్ధమన్నారు. 2004 డిసెంబర్ 3న భజ రంగ్ దళ్‌లో చేరిన మంజుల వెంకటేష్ నియోజకవర్గం పార్టీలో చురుగ్గా ఉంటూ గుర్తింపు తెచ్చుకున్నారు. ఇదిలా ఉండగా ఓ మాజీ జిల్లా అధ్యక్షుడు గుంత కల్లులో పాగా వేసేందుకు మంజుల వెంకటేష్‌ను పొమ్మనలేక పొగ పెడుతున్నట్లు బోగట్టా.



బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు మంజుల వెంకటేష్

# 8 స్టార్స్ రేటింగ్‌తో రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచిన తాడిపత్రి మున్సిపాలిటీ



తాడిపత్రి మున్సిపల్ కమీషనర్ శివరామకృష్ణ

**తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త**

మున్సిపల్ పరిపాలనలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మున్సిపా లిటీలకు ర్యాంకింగ్ కేటాయించారు. ఇందులో భాగంగా శానిటేషన్, ఇంజనీరింగ్, రెవెన్యూ, తదితర విభాగాల్లో భాగంగా శానిటేషన్ విభాగానికి సంబం ధించి డోర్ టు డోర్ కలెక్షన్ మరియు సెగ్రిగేషణ్, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, లెగసి వేస్ట్ మేనేజ్మెంట్, లిక్విడ్ వేస్ట్ మేనేజ్మెంట్, రెవెన్యూ విభాగానికి సం బంధించి ఆస్తి పన్ను, కొళాయి పన్ను మొత్తాల కలెక్ట్ చేయడం, ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించి ఫంక్షనల్ హౌస్ హోల్డ్ ట్యాప్ కనెక్షన్, అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిర్వహణ, వీధిదీపాల నిర్వహణ, రహదారుల నిర్వహణ, వాటర్ సరఫరా తదితర వాటికి సంబందించి మార్కుల ప్రకారంగా కేటా యించి మున్సిపాలిటీలకు ర్యాంకింగ్ ఇవ్వడం జరుగుతుంది. ఇందులో భా గంగా మొత్తం 123 మున్సిపాలి టీలకు గాను తాడిపత్రి మున్సిపాలిటి 8 స్టార్స్ రేటింగ్‌తో రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచిందని మున్సి పల్ కమీషనర్ శివరామకృష్ణ తెలిపారు. ఇందుకు సహకరించిన తాడిపత్రి పట్టణ ప్రజలకు, శానిటేషన్ సిబ్బందికి, మున్సిపల్ సిబ్బందికి, సచివాలయ సిబ్బందికి తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డిలు అభినందనలు తెలుపుతూ పట్టణ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు.

## రామగిరి మండలంలో 300 మెగావాట్ల

# సౌర విద్యుత్ ప్రాజెక్టుకు ప్రధాని వర్చువల్ శంకుస్థాపన

- 1047 ఎకరాలలో భారీ ప్రాజెక్ట్‌తో ఉపాధి అవకాశాలు పెరుగనున్నాయి
- ఆంధ్రప్రదేశ్ పునరుత్పాదక ఇంధన రంగంలో దేశానికి మార్గదర్శి రాష్ట్రం : జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్





మాట్లాడుతున్న కలెక్టర్, కలెక్టర్‌తో పాటు వర్చువల్ విధానంలో పాల్గొన్న అధికారులు

**రామగిరి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త**

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గురువారం మధ్యాహ్నం రాజస్థాన్ రాష్ట్రం బాన్సువార నుంచి వర్చువల్ విధానంలో శ్రీ సత్య సాయి జిల్లా రామగిరి మండలంలో 1047 ఎకరాలలో నిర్మించనున్న 300 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో చేపట్టిన ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు రాబోయే రోజుల్లో ఉపాధి అవకాశాలు పెంచడంతో పాటు పునరుత్పాదక ఇంధనంలో ఆంధ్రప్రదేశ్ స్థాయిని మరింత ఎత్తుకు తీసుకెళ్తుందని జిల్లా కలెక్టర్ ఏ.శ్యాం ప్రసాద్ పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్, సెకి వీసీ అండ్ ఎండీ కమలాకర్ బాబు, ధర్మవరం ఆర్డీఓ ఏ.మహేష్, సెకి ఈడి శివ శంకర్ నాయుడు, తాసిల్దారు రవి, సెకి అధికారులు, సిబ్బంది, మండల ప్రజాప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి సోలార్ మెగా పార్కుకు ప్రధాని శంకుస్థాపన చేసిన అనంతరం, కార్యక్రమం సభా వేదికలో తెలుగు, ఇంగ్లీష్, హిందీలో ఏర్పాటు చేసిన శిలాఫలకాలను కలెక్టరు ఏ.శ్యాంప్రసాద్, సెకి వీసీ అండ్ ఎండీ కమలాకర్ బాబుతో కలిసి లాంఛనంగా ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ..సోలార్ మెగా పార్కుకు శంకుస్థాపన చేసుకోవడం మనందరికీ సంతోషదాయకం. మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒక విజనరీ లీడర్, భారతదేశంలో అన్ని రాష్ట్రాల కన్నా అన్ని రంగాలలో మన ఆంధ్రప్రదేశ్ ముందుండాలని ఆయన ఎప్పుడు ఆకాంక్షిస్తుంటారన్నారు. క్లీన్ అండ్ గ్రీన్ 2024 పాలసీని కూడా ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా చేపట్టారు. ఇందులో దేశంలోని అన్ని రాష్ట్రాలు మన ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తున్నాయన్నారు. రెన్యువబుల్ ఎనర్జీలో మన ఆంధ్రప్రదేశ్ ఒక పయనీరుగా ఉంది. ఇప్పటివరకు రాష్ట్రం మొత్తం మీద దాదాపు 5వేల మెగా సౌర విద్యుత్తును ఉత్పత్తి చేసుకుంటున్నాం అన్నారు. అందులో ఇంచుమించుగా అధిక భాగం మన సత్యసాయి అనంతపురం జిల్లా నుంచి ఉత్పత్తి అవుతోంది. రాబోయే రోజుల్లో ప్రామాణికంగా పదివేల మెగావాట్ల దిశగా ఎనర్జీలో ప్రపంచంలోనే సత్యసాయి జిల్లా ఒక ల్యాండ్ మార్క్‌గా మారేందుకు కృషి చేస్తున్నాం అన్నారు. సూర్యుని శక్తి ఎంతైనా తరగదు. దాన్ని ఎంత వినియోగించుకున్నా ప్రకృతికి పర్యావరణానికి ఎలాంటి నష్టం ఉండదు. ఈ జిల్లాలో గాలి కూడా ఎక్కువగా ఉంది. దాన్ని కూడా మనం సద్వినియోగం చేసుకోవాలి. సహజ వనరులను వినియోగించుకోవడంలో మనం ముందు ఉండాలి. ముఖ్యంగా బొగ్గు ఆధారిత విద్యుత్‌తో పోలిస్తే క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పర్యావరణానికి ఎంతో మేలు కలిగిస్తుంది. ఇంకా అడ్వాన్స్డ్ హైడ్రో ఎనర్జీ వస్తోంది. వీటన్నిటిలో ముందు చూపుతో ప్రభుత్వం ముందుకు వెళుతుండడం శుభపరిణామం. సూర్యరశ్మి ద్వారా ఇంట్లో విద్యుత్ ఉత్పత్తి అయ్యేవిధంగా పీఎం సూర్య ఘర్ పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోంది. ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి. వ్యవసాయ విద్యుత్ కొరకు పీఎం కోసం పథకాలను కూడా అమలు చేస్తున్నాం. ఈ సౌర విద్యుత్ ఇక్కడికి రావడం వల్ల దాదాపుగా ఈ ప్రాంత వాసులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. ఆ దిశగా చర్యలు తీసుకోవాలని సెకి వారిని కలెక్టర్ కోరారు. సౌర విద్యుత్ ప్రాజెక్ట్ ఏర్పడిన తర్వాత సిఎస్ఆర్‌లో భాగంగా విద్యా, వైద్యం, జీవనోపాదులపై మూడు నెలలకు ఒకసారి సమీక్షిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సెకి) వీసీ అండ్ ఎండి కమలాకర్ బాబు మాట్లాడుతూ.. రాయలసీమ ప్రాంతంలో వర్షాభావం ఉండడం, పంటలు లేకపోవడం, భూములు ఎక్కువగా ఉండడం వల్ల భూమి ఎక్కువగా ఉంది. దీంతో దాదాపు 1000 మందికి ఉపాధి లభిస్తుందన్నారు. ఈ ప్రాజెక్టు సిపిఎస్.యు, ట్రాన్చే రెండు మూడవ దశ క్రింద సెకికి కేటాయింపులో భాగంగా ఇక్కడ 300 మెగావాట్ల సౌర విద్యుత్ పార్కు వస్తోంది. వయబులిటి ఫండింగ్ మద్దతుతో ఈ ప్రాజెక్టు స్వచ్ఛమైన ఇంధన ఉత్పత్తికి, కార్బన్ పాదముద్రను తగ్గించడానికి, ఉపాధిని సృష్టించడానికి, స్థానిక మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి భారతదేశపు పునరుత్పాదక ఇంధనం, ఇంధన భద్రతా లక్ష్యాయాలను ముందుకు తీసుకెళ్లడానికి గణనీయంగా దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోలార్ ఏర్పాటులో బాగా కృషిచేసిన అచీవర్స్‌కు జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ చేతుల మీదుగా అవార్డులు అందజేశారు. అలాగే కార్యక్రమంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. సాంస్కృతిక ప్రదర్శనలో పాల్గొన్న వారికి సర్టిఫికెట్‌తో పాటు బహుమతులను కూడా కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు.

## ఏక్ దిన్ ఏక్ ఘంట ఏక్ సాథ్ కార్యక్రమం స్ఫూర్తితో

# ప్రజలు తమ బాధ్యతగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

జిల్లా కలెక్టరేట్‌ని మొదటగా గ్రీన్ ఆఫీస్ గా తీర్చిదిద్దుతాం : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



మొక్కలు నాటుతున్న కలెక్టర్

**అనంతపురము, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**

స్వచ్ఛత హి సేవా, స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర ఏక్ దిన్ ఏక్ ఘంట ఏక్ సాథ్ కార్యక్రమం స్ఫూర్తితో ప్రజలు అందరూ తమ వంతు బాధ్యతగా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను వాడకూడదని, మొక్కలు నాటి వాటిని బాధ్యతగా సంరక్షించి పర్యావరణాన్ని కాపాడడంలో మన వంతు బాధ్యతగా అందరూ పాల్గొనాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పిలుపునిచ్చారు.

ఏక్ దిన్ ఏక్ ఘంట ఏక్ సాథ్ కార్యక్రమంలో భాగంగా గురువారం ఉదయం అనంతపురం కలెక్టరేట్ లో స్వచ్ఛత హీ సేవ స్ఫూర్తితో శ్రమదానం చేసి కలెక్టరేట్ ఆవరణాలను శుభ్రం చేసి చెత్తను తొలగించే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్, డిఆర్ఓ ఏ.మలోల, అధికారులు, ప్రజలు, మున్సిపల్ శాఖ, పారిశుధ్య కార్మికులు, అధికారులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛత హీ సేవా, స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర ఏక్ దిన్ ఏక్ ఘంట ఏక్ సాథ్ కార్యక్రమం స్ఫూర్తితో ప్రజలు అందరూ తమ వంతు బాధ్యతగా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను వాడకూడదని, మొక్కలు నాటి వాటిని బాధ్యతగా సంరక్షించి పర్యావరణాన్ని కాపాడడంలో తమ వంతు బాధ్యతగా అందరూ ఉండాలని అన్నారు. ప్రతి రోజు చాలా మంది ప్రజలు కలెక్టరేట్ కు వస్తుంటారని, ఈ ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత ఉందని తెలిపారు. స్వచ్ఛత హీ సేవా, స్వర్ణాంధ్ర స్వచ్ఛాంద్ర ఏక్ దిన్ ఏక్ ఘంట ఏక్ సాత్ కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ ఆవరణలో మున్సిపల్ శాఖ వారి సమన్వయంతో పరిసరాలను పరిశుభ్రం చేయడం జరిగిందని తెలిపారు. దేశంలో అన్ని ప్రాంతాల్లో ఒకే సారి ఈ స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాలను నిర్వహించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు నిర్వహించుకోవడం జరుగుతోందని అన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకం చేయకుండా పర్యావరణాన్ని పరిరక్షించాలని అన్నారు. అక్టోబర్ 2 నాటికి మున్సిపల్ స్థాయిలో బట్ట బ్యాగులను పంపిణీ చేయనున్నామని అన్నారు. రీసైకిల్ ప్లాస్టిక్ ఉపయోగిస్తే పర్యావరణం దెబ్బతింటుందని, అది భూమిలో కలిసి పోదని, ఆరోగ్యం దెబ్బతినే అవకాశం ఉంటుందన్నారు. జిల్లాలో 3 లక్షల మొక్కలు నాటడం జరిగిందని, నాటడమే కాకుండా వాటిని పరిరక్షించడం కూడా చాలా ముఖ్యమన్నారు. ప్లాస్టిక్ కి ప్రత్యామ్నాయంగా జ్యూట్, బట్ట సంచులను వాడాలన్నారు. అలాగే అక్టోబర్ 2 గాంధీ జయంతి నాటికి అన్ని ప్రభుత్వ కార్యాలయాలు గ్రీన్ ఆఫీస్ లు గా ప్లాస్టిక్ వాడకం లేకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని, జిల్లా కలెక్టరేట్ మొదటగా గ్రీన్ ఆఫీస్ గా తీర్చిదిద్దుతామని తెలిపారు. అనంతరం స్వచ్ఛత హీ సేవా స్వర్ణాంధ్ర స్వచాంద్ర ప్రతిజ్ఞ చేసి అందరితో చేయించారు. అనంతరం పలువురికి పర్యావరణ హిత బట్ట బ్యాగులు పంపిణీ చేశారు. తదనంతరం స్వచ్ఛత హీ సేవా స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర సెల్ఫీ పాయింట్ నందు కలెక్టర్, జాయింట్ కలెక్టర్, తదితరులు సెల్ఫీ దిగారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి తిమ్మప్ప, నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, జిల్లా టూరిజం అధికారి జయకుమార్ బాబు, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్, సెక్షన్ ల సూపరింటెండెంట్లు యుగేశ్వరిదేవి, వసంతలత, రియాజుద్దీన్, ఎలక్షన్ సెల్ డిప్యూటీ తహసిల్దార్ కనకరాజ్, నగరపాలక సంస్థ కమిషనర్ ఎస్ఈ, ఈఈ షాకిర్, కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది, మున్సిపల్ శాఖ, పారిశుధ్య కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

**పర్యావరణ పరిరక్షణ, పరిసరాల పరిశుభ్రత మన అందరి బాధ్యత**



**బ్యాంకర్లు కేటాయించిన లక్ష్యాలను ఖచ్చితంగా పూర్తి చేయాలి**

**స్కేటింగ్‌లో సత్తా చాటిన చిన్నారి**

**పరిశుభ్రతకు పెద్దపీట...!**

**డీఎస్సీ అభ్యర్థులకు నియామక పత్రాల పంపిణీలో పాల్గొన్న మంత్రి పయ్యావుల కేశవ్**

## మైనింగ్ ప్రాంతాన్ని పరిశీలించిన అటవీ శాఖ

**డి.హిరెహాళ్ సెప్టెంబరు 25 ప్రభాతవార్త**


ఫారెస్ట్ చిత్రపటాన్ని పరిశీలిస్తున్న ఎఫ్ఆర్ఓ

అనంతపురం జిల్లా డి.హిరెహాళ్ మండలంలో ని ఓబులాపురం గ్రామ పరిధిలో సర్వే నంబర్ వన్ లోని ఓబులాపురం గనుల( ఓఎంసీ) ప్రాంతాన్ని అటవీ శాఖ కళ్యాణదుర్గం ఫారెస్ట్ రేంజ్ అధికారి శ్రీరాములు పరిశీలించారు. గురువారం ఆయన రాయదుర్గం డివిజనల్ రేంజ్ అధికారి దామోదర్ రెడ్డి, సిబ్బందితో కలిసి గత నాలుగు రోజుల


ఓఎంసి మైనింగ్ విభాగాన్ని పరిశీలిస్తున్న ఎస్ఆర్ఓ సిబ్బంది

క్రితం ఓఎంసీ గనుల్లో సి.బి.ఐ సీజ్ చేసిన ఇనుము ముడుసరుకు డంపును తరలించారన్న వార్తలు, సోషల్ మీడియా, వివిధ మాధ్యమాలు, దినపత్రికల్లో వార్తలు ప్రచురణ అయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అక్రమంగా తరలిన ఇనుము ముడిసరుకు అటవీ విభాగం పరిధిలోకి వస్తుందా, గనుల విభాగం పరిధిలోకి వస్తుందా అన్న అంశంపై అటవీ శాఖ అధికారులు తనిఖీలు చేపట్టారు. సిబిఐ ఓఎంసీ ఇనుపగనుల్లో సీజ్ చేసిన ఇనుమును తరలించారన్న ఆరోపణల నేపథ్యంలో అటవీ శాఖ అధికారులు ఓఎంసీ గనుల ప్రాంతాన్ని పరిశీలించి అటవీ, మైనింగ్ ప్రాంతానికి చెందిన చిత్రపటం(మ్యాప్)ను పరిశీలించారు. సీజడ్ మెటీరియల్ డంప్ యాడ్ నుంచి అక్రమంగా తరలిన ఇనుము ముడిసరుకు ఘటన స్థలంను తనిఖీచేసి అక్రమంగా తరలిన ఇనుము గుడిసరుకు అటవీ శాఖ పరిధిలోకి రాదని, గనుల భూగర్భ శాఖ పరిధిలోకి వస్తుందని ఆర్ఎఫ్ఓ డిఆర్ఓ, సిబ్బందితో కలిసి నిర్ధారించారు. ఇనుప గనుల్లో సీజ్ డంప్ యాడ్ నుంచి తరలిన ఇనుము ముడిసరుకు తనిఖీకివిచ్చేసిన ఎఫ్ఆర్ఓను విలేకరులు సంప్రదించడం జరిగింది. తనిఖీల విషయమై విలేకరులు ఎఫ్ఆర్ఓ ను విచారించగా తమపై అధికారుల ఆదేశాల మేరకు గనుల ప్రాంతాన్ని పరిశీలించడం జరిగిందని అక్రమంగా తరలిన సీజ్ మెటీరియల్ అటవీ విభాగంలోకి రాదని గుర్తించడం జరిగిందని ఇదే సమాచారంను తమ ఉన్నతాధికారులకు నివేదికలు పంపడం జరుగుతుందని ఆర్ఎఫ్ఓ తెలిపారు.

## విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటాం- ఆర్డిఓ

**గుమ్మఘట్ట సెప్టెంబర్ 25 ప్రభాతవార్త**

మండలంలోని రెవెన్యూ శాఖలో పని చేస్తున్నటు వంటి ఆర్ ఐ రామాంజనేయులు పై ఫిర్యాదు దారులు ఆరోపించిన ఆరోపణల కై బుధవారం జాతీయ వార్తా దినపత్రికలో ఫిర్యాదుదారులపై ఆర్ ఐ దౌర్జన్యం ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో పో అనే సబ్ శీర్షికతో ప్రచురించడంతో కళ్యాణదుర్గం ఆర్డీవో వసంత బాబు స్పందిస్తూ ప్రజలను లేదా అర్జీదారులను లేదా ఫిర్యాదు దారులను గౌరవ మర్యాదలతో పలకరించుకొనవలెను ఫిర్యాదుదారులపై అర్జీలను వెనక్కి పారేయుట ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకోపో అని మాట్లాడకూడదు ఇది తప్పు ఈ విషయంపై విచారణ చేపట్టి ఆర్ ఐ రామాంజనేయులు పై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు ఈ విధంగా మండలం లోని ఆర్ ఐ రామాంజనేయులు ప్రజలు పై దురుసుగా ప్రవర్తిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి వీటి పై కూడా విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## జంబగుంపులలో యూరియా పంపిణీ


రైతులకు యూరియాను పంపిణీ చేస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు

**కుందుర్పి ,సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**

కుందుర్పి మండలం జంబుగుంపుల గ్రామంలో గురువారం వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు యూరియాను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వ్యవసాయశాఖ అధికారులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీతో అందిస్తున్న ఎరువులను ప్రతిఒక్క రైతు పంట పొలాలకు ఉపయోగించుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి విజయకుమార్, ఏఈఓ కులశేఖర్ రెడ్డి, రైతు సేవా కేంద్రం సిబ్బంది వెంకటేష్ నాయక్ , విజయ్ , మోన, మండల టిడిపి అధ్యక్షుడు ధనుంజయ, టిడిపీ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ ఆధ్వర్యంలో వాహనాల వేలం


వాహనాలను వేలం వేస్తున్న ఎక్సైజ్ అధికారులు

**కంబదూరు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**

కంబదూరు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్, పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన 19 వాహనాలకు గురువారం ఎక్సైజ్ సూపరిండెంట్ రేవతి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో బహిరంగ వేలం నిర్వహించారు. కాగా వేలంలో 18 వాహనాలను విక్రయించగా ఎక్సైస్ శాఖ కు రూ.123074 , పోలీస్ శాఖ నుంచి రూ .139,830 ప్రభుత్వానికి ఆదాయం వచ్చినట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైస్ సీఐ సునీల్ కుమార్, పోలీస్ స్టేషన్ ఎస్ఐ లోకేష్, ఎక్సైజ్ ఎస్ఐలు బాలకృష్ణ, శ్రీనివాసులు తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కోనాపురంలో ఆర్డిటి రెన్యూవల్ కోసం కేంద్రానికి వినతిపత్రం

**బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 25 ప్రభాతవార్త**

మండలంలోని ఎస్ కొండాపురం గ్రామంలో సర్పంచ్ మల్లెల వనిత ఆధ్వర్యంలో ఆర్ డి టి సంస్థ రెన్యువల్ కోసం సంస్థ యొక్క రెన్యువల్ చేయుట కొరకు కేంద్ర ప్రభుత్వానికి వినతి పత్రం గ్రామ ప్రజల తరఫున అందించిన బ్రహ్మసముద్రం మండలం సంతే కొండాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లెల వనిత ఆర్డిటి ఉపాధ్యాయులు జయరాజు మల్లికార్జున కృష్ణమూర్తి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


వినతి పత్రం అందిస్తున్న దృశ్యం

## వైద్య సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించిన డాక్టర్ రాజేష్ కుమార్

**బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 25 ప్రభాతవార్త**


కార్యక్రమంలో మాట్లాడుతున్న వైద్యాధికారి రాజేష్ కుమార్

మండల వైద్యాధికారి డాక్టర్ రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో మండలంలో పనిచేస్తున్న వైద్య సిబ్బంది అందరికీ గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలవారి సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సెప్టెంబర్ నెలకు సంబంధించిన తల్లి బిడ్డల సేవలు గురించి గ్రామీణ ప్రాంతాల ప్రజల ఆరోగ్య స్థితిగతుల గురించి ఏఎన్ఎం లను ఎంఎల్ హెచ్ పీ లను అడిగి తెలుసుకుని వారి రికార్డులను తెలియజేశారు. అదేవిధంగా బొమ్మగానపల్లి పిల్లలపల్లి సంతే కొండాపురం బాల వెంకటాపురం పంచాయతీలలో మిగిలి ఉన్న స్వస్థ్ నారీ సశక్త్ అభియాన్ క్యాంపులను విజయవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో సిహెచ్ఓ రాణి ఎస్తేర్, సూపర్వైజర్ రామ లక్ష్మి వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## కేసుల్లో పట్టుబడిన మద్యం ధ్వంసం

**కంబదూరు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**


కల్లు నమూనాను సేకరిస్తున్న ఎక్సైజ్ సూపరిండెంట్ రేవతి సుబ్రహ్మణ్యం

కంబదూరు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్, పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన మద్యాన్ని ఆయా శాఖల అధికారులు గురువారం ధ్వంసం చేశారు. ఎక్సైజ్ సూపరిండెంట్ రేవతి సుబ్రహ్మణ్యం సమక్షంలో కంబదూరు గ్రామ శివారులో 60 కేసులలో పట్టుబడిన కర్ణాటక మద్యం, 8 కేసులలో స్వాధీన పరుచుకున్న నాటు సారాను ధ్వంసం చేసి నేలపాలు చేశారు. ఎక్సైజ్ సూపరిండెంట్ రేవతి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఎవరైనా కర్ణాటక మద్య, నాటు సారా తయారీ , విక్రయాలకు పాల్పడితే వదిలే ప్రసక్తే లేదన్నారు. అనంతరం ఆమె కల్లు దుకాణంలో నమూనాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైసిఐ సునీల్ కుమార్, స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ఐ లోకేష్, ఎక్సైజ్ ఎస్ఐలు బాలకృష్ణ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన యంపిడిఓ గా బాధ్యతలు చేపట్టిన యం.ఉమాదేవి

**బ్రహ్మ సముద్రం సెప్టెంబర్ 25 ప్రభాతవార్త**


నూతన ఎంపీడీవో ఉమాదేవి

మండల పరిషత్ కార్యాలయం నందు నూతన ఎంపీడిఓగా యం.ఉమాదేవి పదవిబాధ్యతలు చేపట్టారు ఈ మే అనంతపురం జిల్లా పరిషత్ కార్యాలయం నందు పారిపాలనావిభాగం లో పని చేస్తూ పదోన్నతిపై ఎంపి డి ఓ గా బ్రహ్మ సముద్రం మండల పరిషత్ కార్యాలయం నందు పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్బంగా ఉమాదేవి మాట్లాడుతూ మండల అభివృద్ధికి నాయొక్క శ్రాయశక్తులాకృషి చేస్తానని తెలియ చేశారు.

## ఎస్సీ కాలనీలో డ్రైనేజీలు పరిశుభ్రం

**బెలుగుప్ప, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త**


ఎస్సీ కాలనీలో డ్రైనేజీలు శుభ్రం చేస్తున్న స్వచ్ఛభారత్ కార్మికులు

బెలుగుప్ప మండల కేంద్రంలో ఎస్సీ కాలనీలో గురువారం తెలుగుదేశం జిల్లా కార్యదర్శి మల్లికార్జున, స్వచ్ఛభారత్ కార్మికులు డ్రైనేజీని శుభ్రం చేసి మురికి నీటిని గుంతల్లోకి వె ళ్లే విధంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ పనులు ప్రతి వారం స్వచ్ఛభారత్ కార్మికులచే శుభ్రం చేస్తూ ఉంటే మన పరిసరాలు కూడా ఆశుభ్రంతోపాటు డ్రైనేజీలు కూడా శుభ్రం చేస్తూ ఉంటే రోడ్లపై నీరు రాదని, నిల్వ ఉండవన్నారు. దీతో దోమలు, ఈగలు వ్యాప్తి చెందకుండా రోగాలు రావన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి మంజునాథ, సర్పంచు సాలిబాయి పాల్గొన్నారు.

## ఆర్డిటి సహకారంతో ఆర్ఓ వాటర్ ప్లాంట్

**బెలుగుప్ప, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త**


ఆర్ఓ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

మండల కేంద్రం లో బుధవారం రూ.10 లక్షలతో ఆర్డిటి సహకారంతో ఏర్పాటు చేసిన ఆర్ఓ ఫిల్టర్ వాటర్‌ను రీజనల్ డైరెక్టర్ సుబ్బారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శివాలయం దేవాలయం పక్కనే వాటర్‌ప్లాంట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కాలనీ వాసులు ప్రతి ఒక్కరు ఫిల్టర్ వాటర్‌ను వాడాలన్నారు. ఒక బిందె రూ.5గా లభిస్తుందన్నారు. ఏటిఎల్ నారాయణస్వామి, మండల విద్యాధికారి మల్లారెడ్డి, రాజశేఖర్‌రెడ్డిల సహాయంతో ఈ ఫిల్టర్ వాటర్ నిర్మాణంను చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిటికి సంబంధించిన అధికారులు, ఆర్డిటి ఉపాధ్యాయులు, సిఓలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 27న కళ్యాణదుర్గంలో పుస్తక పరిచయ సభ

**కళ్యాణదుర్గం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**


రచయిత సత్యనారాయణ

అగ్రహారం బిక్కి నాగమ్మ స్మారక సేవాసమితి ఆధ్వర్యంలో ఈ నెల 27వ తేదీన కళ్యాణదుర్గం విశ్రాంతి ఉద్యోగుల భవనం నందు పుస్తక పరిచయ సభ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సాంఘిక సంక్షేమ శాఖ విశ్రాంతి ఉప సంచాలకులు (కవి)రచయిత సత్యనారాయణ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్షర విన్యాసములు, బాల శిక్ష అనే పుస్తకం, అనంతపురంలో ఆవిష్కరించామన్నారు. తెలుగు పాటలు గేములు అనే పుస్తకం కళ్యాణదుర్గంలో ఈనెల 27వ తేదీన ఆవిష్కరిస్తున్నట్లు వెల్లడించారు. ఈ రెండు పుస్తకాలు సొంతంగా రాసినట్లు చెప్పారు , ఈ పుస్తక ఆవిష్కరణకు తూముచెర్ల రాజారామ్, గంగప్ప, తిప్పేస్వామి, గురువేపల్లి నరసింహులు, మారెప్ప, చల్లా కిషోర్, తిప్పేస్వామి, హాజరవుతున్నట్లు తెలిపారు.

## దర్గా అభివృద్ధి పనులకు విరాళం వితరణ

**డి.హిరెహాళ్ సెప్టెంబరు 25 ప్రభాతవార్త**


విరాళం అందించిన వాల్మీకి సంఘం అధ్యక్షులు బండి క్రిష్టప్ప

రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప హున్నూరుస్వామి దర్గా అభివృద్ధి పనులకు విరాళం వితరణ చేశారు. గురువారం బొమ్మనహాళ్ మండలం దర్గాహోన్నూరు గ్రామంలో మతాలకతీతంగా ప్రసిద్ధి చెందిన హున్నూరుస్వామి దర్గాను ఆయన ఆ సంక్షేమ సేవా సమితి సహాయ కార్యదర్శి నారాయణస్వామి, రైల్వే విశ్రాంతి ఉద్యోగి రామన్న తదితరులతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన దర్గాలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేయించి తీర్థ ప్రసాదాలు తీసుకొని స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు. ఈ నేపథ్యంలో దర్గా నిర్వాహకులు దర్గా అభివృద్ధి పనులకు విరాళం కోరగా రూ. 5100 లు విరాళం వితరణ చేశారు. విరాళం అందుకున్న దర్గా నిర్వాహకులు వారిని సన్మానించి కుల, మత, రాజకీయాలకు అతీతంగా అన్ని సామాజిక వర్గాల వారికి దేవాలయాల నిర్మాణానికి, పునరుద్ధరణ, అభివృద్ధి పనులకు, వివాహ, వివిధ శుభకార్యాలకు లేదనకుండా విరాళం అందజేస్తూ అందరి మన్ననలు పొందుతున్నారని వారు కొనియాడారు. అన్ని సామాజిక వర్గాల సంప్రదాయాలను పాటిస్తూ మత సామరస్యాలకతీతంగా నడుచుకుంటున్న, సహృదయం, మంచి వ్యక్తిత్వం ఉన్న వ్యక్తని దర్గా నిర్వాహకులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వాల్మీకి యూత్ హరీష్ తదితరులు ఉన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ..

**కొత్తచెరువు సెప్టెంబర్ 25 ప్రభాతవార్త.**


స్మార్ట్ రేషన్ కార్డ్ల పంపిణీ చేస్తున్న వీఆర్వో, డీలర్ దృశ్యం

కొత్తచెరువు మండలం వ్యాప్తంగా 38 రేషన్ షాపులలో మొత్తం 14,421 స్మార్ట్ రేషన్ కార్డ్స్ ను బూత్ కన్వీనర్లు వీఆర్వో లు రేషన్ డీలర్లు ఆధ్వర్యంలో దాదాపు 600 పైగా పంపిణీ చేసామని సి ఎస్ డి టి రామకృష్ణ తెలిపారు ఈ పోస్ యంత్రాలు ,స్మార్ట్ రేషన్ కార్డ్స్ ను ఉపయోగించి రేషన్ సరుకులను పారదర్శకంగా పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు గురువారం మండల వ్యాప్తంగా అన్ని రేషన్ షాపులలో స్మార్ట్ కార్డ్స్ పంపిణీకి శ్రీకారం చుట్టారు కొత్తచెరువు మండల కేంద్రంలో షాప్ నెంబర్ 2 లో మొత్తం 549 కిగాను 543 స్మార్ట్ రేషన్ కార్డ్స్ ను రావడం జరిగింది వాటిలో కొన్నింటిని డీలర్ కేశప్ప, వీఆర్వో నజీర్ టిడిపి సీనియర్ నాయకులు సలక్క గారి శ్రీనివాసులు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు అలాగే కొడపగాని పల్లి గ్రామం షాప్ నెంబర్ 14 లో మొత్తం 512 స్మార్ట్ రేషన్ కార్డ్స్ ప్రభుత్వం నుంచి రావడం జరిగింది వాటిలో దాదాపు 50 కి పైగా స్మార్ట్ రేషన్ కార్డ్స్ ను డీలర్ శివ ,వీఆర్వో ఆదినారాయణ ఆధ్వర్యంలో రేషన్ కార్డు దారులు చాకలి బాబయ్య , ప్రభావతమ్మ, చిన్నారి రఘురాం చాకలి వెంకటేష్ కంసలి రమేష్ తదితరులకు పంపిణీ చేశారు మండల వ్యాప్తంగా స్మార్ట్ రేషన్ కార్డు లు రానివారికి స్మార్ట్ కార్డ్స్ వచ్చేవరకు పాత రేషన్ కార్డ్స్ ద్వారా రేషన్ సరుకులు పంపిణీ చేయడం జరుగుతుందని డీలర్లు తెలిపారు.


## కేటీఎస్ డిగ్రీ కళాశాలలో టీ.బీ ముక్తా భారత్ అభియాన్ కార్యక్రమం

**రాయదుర్గం రూరల్ సెప్టెంబరు 25 ప్రభాతవార్త**

రాయదుర్గం స్థానిక కె టి ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో గురువారం టీ.బి ముక్తభారత అభియాన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మనిషిలో రోగనిరోధక శక్తి లేనప్పుడు ఈ టీబీ వ్యాపిస్తుందని బలవర్ధకమైన ఆహారాన్ని భుజించకుంటే శరీరం అనారోగ్యం పాలవుతుందని ట్యూబర్ కొలసెస్ కూడా సోకే అవకాశాలు ఉంటాయని దీనిపట్ల అవగాహన పెంచుకొని మంచిగా ఆహారాన్ని తీసుకోవాలని ముఖ్యంగా అమ్మాయిలు ఉదయం ఏమి తినకుండా కళాశాలకు రావడం ఆరోగ్యానికి మంచిది కాదన్నారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి సంబంధించిన టిబి సూపర్వైజర్ శ్రీకాంత్ మాట్లాడుతూ టిబి ముక్త భారత అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఈరోజు టిబి విషయం పైన అవగాహన పెంచడంతోపాటు ప్రచారం చేస్తున్నామని టీ.బి రోగులకు ఆహారాన్ని అందజేయుటకు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఎవరైనా దాతలను సంప్రదించి వారి చేత టీవీ రోగులకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని చేయడానికి ముందుకు రావాలని దాతలు ఉంటే మా దృష్టికి తెచ్చినట్లయితే సమాజానికి సేవ చేసిన వారు అవుతారని అన్నారు.ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఈ కార్యక్రమ ప్రచార నిమిత్తం మై భారత్ పోర్టల్లో వాలంటీర్లుగా తమ పేర్లను నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి శ్రీనివాసులు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డి నారాయణ సి.దొడ్డ నాగప్ప , అధ్యాపకులు ఫరీసా ఫిర్దోస్ వినోద్ కుమార్ మాస్ ఎడ్యుకేషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ నీలకంఠ తదితరులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## విద్యార్థులు నైపుణ్యతను పెంపొందించుకోవాలి - గేట్స్ కళాశాల ఎండి రఘునాథ్‌రెడ్డి

**గుత్తి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త**



గేట్స్ ఎండి మాట్లాడుతున్న దృశ్యం

ఇంజనీరింగ్ విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా, మానసిక సామర్థ్యంతో తమ నైపుణ్యతను పెంపొందించుకోవాలని గేట్స్ కళాశాల ఎండి రఘునాథ్‌రెడ్డి సూచించారు. స్థానిక గేట్స్ కళాశాలలో గురువారం మొదటి సంవత్సరం విద్యార్థులకు ఓరియంటేషన్ మరియు ఫ్రెషర్స్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న నూతన ఆవిష్కరణలపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ వికె పద్మావతి, డైరెక్టర్ శ్రీవాణి, ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్, ఏఓ ఇంతియాజ్‌బాషా, హెచ్ఓడి హరిప్రియ, అధ్యాపకులు పాల్గొన్నారు.

## నూతన సిఐ బాధ్యతలు స్వీకరణ

**గుత్తి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త**



గుత్తి అర్బన్ పోలీస్ సర్కిల్ నూతన సిఐగా రామారావు గురువారం పదవీబాధ్యతలు చేపట్టారు. స్థానికంగా పనిచేస్తున్న సిఐ వెంకటేశ్వర్లు సత్యసాయి జిల్లా పుట్టపర్తి స్పెషల్ బ్రాంచ్ సిఐగా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో పుట్టపర్తి విఆర్‌లో వున్న రామారావును గుత్తి సిఐగా నియమించారు. ఆయనకు ఎస్ఐలు సురేష్‌బాబు, గౌతం, నాగప్పలు ఘనంగా స్వాగతం పలికారు.

సిఐగా బాధ్యతలు చేపట్టిన దృశ్యం ←

## అర్హులైన ప్రతి ఒక్కరికి దీపం2 పథకం రాయితీ జమ కావాలి

**జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్**



సమావేశంలో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్

**పుట్టపర్తి(కలెక్టరేట్), సెప్టెంబరు 25, ప్రభాతవార్త**

జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికి దీపం2 పథకం క్రింద రాయితీ జమ చేయాలని జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ సిఎస్‌డిటి లను, గ్యాస్ ఏజెన్సీల ను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో దీపం2 పథకం పై రాయితీ జమ కాని ఫెయిల్యూర్ కేసులపై పౌరసరఫరాల శాఖ డీటీలు, గ్యాస్ ఏజెన్సీలతో సమన్వయ సమీక్షా సమావేశం జరిగింది.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా దీపం2 పథకం క్రింద బ్యాంకులలో రాయితీ జమ కాని లబ్ధిదారుల వివరాలను అందజేయాలని ఎల్‌డిఎం కు సూచించారు. గ్యాస్ ఏజెన్సీలు లబ్ధిదారులకు ఎలాంటి సమస్యలు లేకుండా రాయితీ జమ అయ్యేలా బ్యాంకులతో సమన్వయం చేసుకోవాలని అన్నారు. ప్రతివారం సిఎస్‌డిటి లు ఈ అంశంపై పర్యవేక్షణ చేయాలని అన్నారు. అనంతరం సమీక్షించి తగు సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో డీఎస్ఓ వంశీకృష్ణ రెడ్డి, ఎల్‌డిఎం రమణ కుమార్, సిఎస్‌డిటి లు, గ్యాస్ ఏజెన్సీలు తదితరులు పాల్గొన్నారు.

## పెన్నహోబిళంలో ఉద్భవలక్ష్మి అమ్మవారి కోనేరు శుభ్రం

**-ఆలయ ఈవో ఆధ్వర్యంలో ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్ కార్యక్రమం**


కోనేరును శుభ్రం చేయిస్తున్న దృశ్యం

**ఉరవకొండ, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త**

మండల పరిధిలో ని ప్రసిద్ధ పుణ్యక్షే త్రం లక్ష్మినరసింహా స్వామి కొలువైన పెన్నహోబిళంలోని ఉద్భవలక్ష్మి అమ్మవారి కోనేరును గురువారం శుభ్రం చేశారు. స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపు మేరకు శ్రమదాన్ ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్ కార్యక్రమం ఆలయ ఇంచార్జ్ కార్యనిర్వహణ అధికారి సి.ఎన్.తిరుమలరెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఆలయ సిబ్బంది కోనేరులో మెట్ల చుట్టూ పెరిగిన పిచ్చిమొక్కలు, చెత్తా చెదారాన్ని శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యాలయం జూనియర్ సహాయకులు మారుతి సిబ్బంది పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులు పేదలకు వరం..

**జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి.**

**ధర్మవరం రూరల్ సెప్టెంబర్ 25 ప్రభాతవార్త**


స్మార్ట్ రేషన్ కార్డులు లబ్ధిదారులకు అందజేస్తున్న చిలకం మధుసూదన్ రెడ్డి

స్మార్ట్ రేషన్ కార్డులు పేద ప్రజలకు వరంగా మారాయని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ ప్రవేశపెట్టిన నూతన స్మార్ట్ రేషన్ కార్డులు రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ చేయడం జరిగింది అన్నారు. పట్టణంలోని 22 వ వార్డు సాయి నగర్, 30 వ వార్డు దుర్గా నగర్, 36 వ వార్డు కొత్తపేటలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ముఖ్య లక్షమని ఈ స్మార్ట్ రేషన్ కార్డులు ప్రజలకు మరింత పారదర్శకంగా, వేగవంతంగా నాణ్యమైన నిత్యావసర వస్తువులు అందించడానికి ఉపయోగపడతాయని అదేవిధంగా ఆధునిక సాంకేతికత వినియోగంతో అవినీతి, మధ్యవర్తిత్వం తగ్గిపోతుందని ప్రతి అర్హులైన కుటుంబానికి నేరుగా ప్రయోజనం చేరేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన తెలియజేశారు.

## ఎంపిడిఒ కమలాబాయిని సన్మానించిన... పాలసముద్రం తెలుగు తమ్ముళ్లు

**గోరంట్ల, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త**


ఎంపిడిఒను సన్మానిస్తున్న టిడిపి నాయకులు

గోరంట్ల మండల నూతన ఎంపిడిఒగా బాధ్యతలు స్వీక రించిన కమలాబాయిని మండలంలో ని పాలసముద్రం పంచాయతీ తెలుగు దేశం పార్టీ నాయకు లు గురువారం ఘనంగా సన్మా నించి అభినందించా రు. ఈ సందర్భంగా పాలసముద్రం సింగిల్ విండో అధ్యక్షులు బెల్లాలచెరువుచంద్ర, వడిగేపల్లిసర్పంచు నరసింహమూర్తి, పాలసముద్రం మనోహర్, మూర్తి, జయచంద్రరెడ్డి గంగాధర, కాటేపల్లి అంజి, తదితరుల నేతృతంలో ఎంపిడిఒను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వెంకటరమణ, ఇర్షాద్, పరమేష్‌నాయక్, సుధాకర, మల్లికార్జున, ఆంజనేయులు, వెంకటేష్, ఆక్లానాయక్, పాల్గొన్నారు.

## అధికారుల అవినీతి ఆరోపణలపై విచారణ

**గుంతకల్లు, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త**

వాణిజ్య పన్నుల శాఖలో ఏసిటీఓగా పనిచేస్తున్న విజయ్‌కుమార్, అటెండర్ జిలాన్‌లు ఎదుర్కొంటున్న అవినీతి ఆరోపణలపై అక్టోబర్ 1న ఉదయం 10.30 గంటలకు స్థానిక కార్యాలయంలో ఉన్నతాధికారులు విచారణ చేపట్టనున్నట్లు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ డివిజన్ కమిటీ కార్యదర్శి సురేష్ గురువారం తెలిపారు. వేధింపులకు గురైన వ్యాపారులు నిర్భయంగా ముందుకు వచ్చి అధికారులకు ఫిర్యాదు చేయాలని ఆయన కోరారు.

04ATP25 FF_04ATP25 FF.qxd 25-09-2025 PM 11:09 Page 1



# పరిశుభ్రతకు పెద్దపీట...!

## స్వచ్ఛ హిందూపురమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్



రోడ్డు శుభ్రం చేస్తున్న జిల్లా కలెక్టర్, మున్సిపల్ చైర్మన్

హిందూపురం టౌన్ సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

పట్టణంలోని ప్రతి ఒక్కరూ పరిశుభ్రతకు పెద్దపీట వేయాలని జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ ప్రజలకు సూచించారు. గురువారం ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య, మున్సిపల్ చైర్మన్ డి,ఇ రమేష్ కుమార్ లతో కలిసి హిందూపురం పట్టణంలోని హౌసింగ్ బోర్డు మున్సిపల్ పార్కు వద్ద పురపాలక సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా ఏక్ గంట ఏక్ సాత్ నినాదంతో శ్రమదాన కార్యక్ర మంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్థానిక అధికా రులు ప్రజాప్రతి నిధు లతో కలిసి మున్సిపల్ పార్కు చుట్టుపక్కల చెత్తను, రోడ్లను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ మాట్లా డుతూ మన పరి సరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ మొక్కలు నాటి, పెంచి పర్యావ రణాన్ని కాపాడే బాధ్యత తీసుకుంటూ ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపుని చ్చారు. అనంతరం స్థానికుల ఇళ్ల వద్దకు వెళ్లి తడి చెత్త పొడి చెత్తను అందజే యడం, మొక్కల పెంపకంపై అవగాహన కల్పించారు. అనంతరం హిందూ పురం మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్ మాట్లాడుతూ హిందూ పురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ పిలుపుతో స్వచ్ఛతాహి సేవా కార్యక్ర మంలో భాగంగా స్వచ్ఛ హిందూపురంను రూపొందించడంలో ప్రజలతో కలిసి ముందుకు వెళుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా పట్టణ పరిశుభ్రత లో బాగా కృషి చేసిన 8 మం ది మున్సిపల్ శానిటేషన్ వర్కర్లను స్థానికుల సమక్షంలో సాలువా మెమొంటో కలెక్టర్ మున్సిపల్ చైర్మన్ సత్కరించారు. అనంతరం హిందూ పురం పట్టణంలోని సప్పలమ్మ వీధి సూగూరులో నర్మద ఇంటిపై సీఎం సూర్య గారు సబ్సిడీ పథకం ద్వారా 3.24 కిలోవాట్లతో ఏర్పాటుచేసిన రూఫ్ టాప్ సోలార్ ప్లాంటును జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ప్రతి ఒక్కరు సూర్య గారు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ తెలి పారు. ఈ కార్యక్రమంలో హిందూపురం మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, స్థానిక నాయకులు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# కామాక్షి గా దర్శనమిచ్చిన అమ్మవారు



ఉమానగర్‌లో అమ్మవారు



పాతవూరు శ్రీకన్యకా పరమేశ్వరీ అమ్మవారు



శ్రీ చాముండేశ్వరీ అమ్మవారు



కామాక్షీదేవా అలంకారం

అనంతపురం,కల్చరల్, సెప్టెంబర్ 25, (ప్రభాతవార్త)

శ్రీ శృంగేరి శంకర శారద మఠం నందు ఉదయం విశేష పూజలు హోమాలు యాగశాలలో గణపతి, , రక్షాఘ్న, శ్రీ మేధా దక్షిణ మూర్తి హో మం నిర్వ హించారు. వైష్ణవిదేవి గా శారదా పరమేశ్వరి దేవి భక్తులందరినీ అనుగ్రహించంది.. సాయంత్రం అమ్మవారినకి ఊంజల సేవ, రథోత్సవము నిర్వ హిం చారు. కార్యక్రమంలో వేద పండితులు, ఆలయ అర్చకులు రామ కృష్ణ, మార్తాండ, బ్రాంచ్ హెడ్ సత్యప్రసాద్, మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు. అలాగే నవరాత్రి సందర్భంగా అనంతేశ్వరి అనంతేశ్వర స్వా మివారికి పంచామృత సహిత ఏకవార రుద్రాభిషేకం, పుష్పార్చన, కుం కుమార్చన, మహా మంగళహారతి తదుపరి తీర్థ ప్రసాద వినియోగం సాయంత్రం అనంతేశ్వరి దేవి కామాక్షి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. హెచ్ ఎల్ సి కాలనీలో శ్రీ చాముండేశ్వరి అమ్మవారు తామ రపై ఆశీనులై భక్తులకు కరుణించారు. హెచ్ ఎల్ సి కాలనీ శ్రీ కాత్యాయని రూపంలోశ్రీ కొల్హాపూర్ మహాలక్ష్మి అమ్మవారు దర్శనమిచ్చారు. ఉమా నగర్. లోని శ్రీ రేణుక యల్లమ్మ ధనియాలతో....అలంకర ణ తప్పువనం లోని శ్రీ వేద గాయత్రీ మాత బాల త్రిపుర సుందరిగా. పాటూరులోని అమ్మవారు వేరే పుష్పమాలతో అలంకరించుకొని దర్శనమిచ్చారు. శివకో టిలోని శ్రీ లలితా కామేశ్వరి అమ్మవారు వైష్ణవి దేవిగా దర్శనమిచ్చారు.

# మెగా డీఎస్సీ ద్వారా 16,348 టీచర్ పోస్టులు భర్తీ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

పుట్టపర్తి టౌన్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు ప్రత్యేక చొరవతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిర్వహించిన మెగా డీఎస్సీలో ఉత్తీర్ణత సాధించిన పుట్టపర్తి నియోజవర్గానికి సంబంధించి ఎంపికైన నూతన ఉపాధ్యాయులకు గురువారం విజయవాడలో పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా ఉద్యోగ నియామక పత్రాలను నూతన ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయులు విద్యార్థుల అభ్యున్నతికి పాటుపడాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి విద్యార్థుల్లో మానవతా విలువలను పెంపొందించడానికి కృషి చేయాలని ఎమ్మెల్య ఉపాధ్యాయులకు సూచిం చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు మెగా డీఎస్సీ ని నిర్వహించి 150 రోజుల్లోనే నూతన ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేసిన ముఖ్యమంత్రికి ,విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో మెగా డీఎస్సీ ద్వారా 16348 పోస్టులు భర్తీ చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,యువ నేత రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు ప్రత్యేక చొరవతో ఈరోజు నూతన ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయడం జరిగిందని వెల్లడించారు.



మక పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

అలాగే సత్య సాయి, అనంతపురం ఉమ్మడి జిల్లాల నుంచి సుమారు 755 మంది నూతన ఉపాధ్యాయులు ఎంపిక రావడం జరిగిందని వారందరికీ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

# డీఎస్సీ అభ్యర్థులకు నియామక పత్రాల పంపిణీలో పాల్గొన్న ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

## - సీఎం, విద్యాశాఖ మంత్రితో కలిసి నియామక పత్రాల పంపిణీ



మెగా డీఎస్సీ 2025 ఉత్సవ్ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్





అభ్యర్థులకు నియామక పత్రాలను అందజేస్తున్న ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ దృశ్యాలు



నియామక పత్రాల కోసం వచ్చిన ఉరవకొండ అసెంబ్లీ నియోజ కవర్గం లోని డీఎస్సీ అభ్యర్థులు

ఉరవకొండ, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

రాష్ట్ర రాజధాని అమరావతిలో గురువారం జరిగిన మెగా డీఎస్సీ-2025 ఉత్సవ్ నియామక పత్రాల పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ హాజరయ్యారు. అట్టహాసంగా జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నా రా చంద్రబాబు నాయుడు, విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథులుగా హాజరుకాగా వారితో కలిసి డీఎస్సీలో ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు నియామక పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లా డుతూ కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వెంటనే 16,347 ఉపా ధ్యాయ ఉద్యోగాల భర్తీ కోసం మొదటి సంతకంగా మెగా డీఎస్సీ నోటిఫికే షన్ జారీ చేసి కేవలం 150 రోజుల్లో నియామక ప్రక్రియను పూర్తి చేసి 15,941 మందికి ఉపాధ్యాయ ఉద్యోగాలు ఇచ్చి ఎన్నికల్లో ఇచ్చిన హామీను నిలబెట్టుకుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 1994 నుంచి 2025 వరకు 14 డీఎస్సీలను నిర్వహించి 1,96,619 ఉపాధ్యాయ ఉద్యోగాలను భర్తీ చేశారని ఇది చారిత్రాత్మకమని మంత్రి కొనియాడారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల మంత్రులు, జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# బ్యాంకర్లు కేటాయించిన లక్ష్యాలను ఖచ్చితంగా పూర్తి చేయాలి

## లక్ష సాధనలో నిర్లక్ష్యం వహించరాదు - జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

అనంతపురము కలెక్టరేట్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలకు సంబంధించి కేటాయించిన రుణాల లక్ష్యాలను బ్యాంకర్లు పూర్తిగా ఖచ్చితంగా అమలు చేయాలని, ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో నిర్వహించిన జిల్లా సంప్రదింపుల కమిటీ మరియు జిల్లా స్థాయి సమీక్షా కమిటీ సమావేశం లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ పిఎంఈజిపి, ముద్ర, పీఎం విశ్వకర్మ, తదితర కేంద్ర, రాష్ట్ర పథకాలకు సంబంధించిన రుణాల లక్ష్యాలను తప్పనిసరిగా పూర్తి చేయాలన్నారు. పలువురు బ్యాంకర్లు లక్ష్యాలను చేరుకోవడంతో పురోగతి తక్కువగా ఉందని, వెంటనే పురోగతి తీసుకురావాలన్నారు. జిల్లాలో ఉన్న అన్ని బ్యాంకుల బ్రాంచ్‌లు పంచాయ తీలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిం చాలని, ఆయా బ్యాంకులు క్యాంపులు ఆపడానికి వీలులేదన్నారు. బ్యాంకుల నుంచి లబ్ధిదారులకు మెసేజ్‌ల ద్వారా సమాచారం అందించాల న్నారు. రూడ్ సెట్ ద్వారా మరింత ఎక్కువ మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేలా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించేందుకు బ్యాంకులు సిఎస్ఆర్ యాక్టివిటీ కింద ఆర్థిక సహకారం అందించాలన్నారు. పిఎస్ఎల్ లక్ష్యాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలకు సంబంధించిన రుణాల లక్ష్యాలను ఖచ్చితంగా చేరుకోవాలని, ఇందులో అలసత్వం ఉండరాద న్నా రు. విద్యా రుణాలు ఇవ్వడంలో బ్యాంకర్లు గతేడాదికన్నా చాలా తక్కు వగా ఇచ్చారని, మరింత పెంచాలని, ఎడ్యుకేషన్ రుణాలను కేటాయించిన లక్ష్యాలకు అనుగుణంగా మంజూరు చేయాలన్నారు. మెప్మా పరిధిలో పీఎం స్వానిధి కింద రుణాలు మంజూరు చేసి గ్రౌండ్ చేయించాలని బ్యాంకర్లను ఆదేశించారు. జిల్లాలో పీఎంఎఫ్ఎంఈ కింద 300 యూనిట్ల మంజూరుపై బ్యాంకర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. క్షేత్రస్థాయిలో బ్యాం కర్లు అవసరమైన సహకారం అందించాలన్నారు. పీఎం సూర్య ఘర్ పథకం కింద సిబిల్ స్కోర్ లేకుండా రుణాల మంజూరుకు చర్యలు తీసుకోవా లన్నారు. ఆయా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించి కేటాయిం చిన లక్ష్యాలను పూర్తిచేయడంపై దృష్టి పెట్టాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, ఎల్.డి.ఎం నరేష్ రెడ్డి, ఆర్.బి.ఐ అధికారి రాహుల్ అగర్వాల్, ఏపిజిబి ఆర్ఎం శ్రీదేవి, నాబార్డు ఏజిఎం అనురాధ, డిఆర్డిఏ పిడి శైలజ, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఉమాదేవి, జిల్లా పరిశ్రమల శాఖ జెడ్ఎం శ్రీనివాసరావు, డ్వామా పిడి సలీమ్ భాష, మెప్మా పిడి విశ్వజ్యోతి, పీఆర్ ఎస్ఈ సుబ్బారాయుడు, బిసి కార్పొరేషన్ ఈడి సుబ్రమణ్యం, ఎస్ఈ కార్పొరేషన్ ఈడి కుముద, ఏడిసిసి బ్యాంక్ సీఈవో సురేఖ రాణి, ఆయా బ్యాంకుల అధికారులు, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



బ్యాంకర్ల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

# పర్యావరణ పరిరక్షణ, పరిసరాల పరిశుభ్రత మన అందరి బాధ్యత

## ప్లాస్టిక్ రహిత సమాజం దిశగా ప్రతి ఒకరూ అడుగులు వేయాలి. జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్





మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్, కార్మికులకు వస్తువులు అందజేస్తున్న జిల్లా కలెక్టర్, తదితరులు

**అనంతపురము రూరల్ , సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:**

పర్యావరణ పరిరక్షణ, మన పరిసరాల పరిశుభ్రత మన అందరి బాధ్యత అని ప్రతి ఒక్కరు గుర్తెరగాలి అని, ప్లాస్టిక్ రహిత సమాజం దిశగా ప్రతి ఒకరూ అడుగులు వేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పిలుపునిచ్చారు. గురు వారం ఉదయం అనంతపురము రూరల్ మండలంలోని కక్కలపల్లి కాలనీ గ్రామ పంచాయతీలో గ్రామ సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన ఏక్ దిన్.ఏక్ ఘంట.. ఏక్ సాథ్ ఒకరోజు. ఒక గంట.అందరూ కలిసి. కార్యక్రమంలో కక్కల పల్లి సర్పంచ్ తేజస్విని చంద్రమోళి, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ భవాని రవికుమార్ , సీఈఓ జిల్లా పరిషత్ శివశంకర్, డీపీఓ నాగరా జు నాయు డు, ఎస్ఈఆర్.డబ్ల్యు.ఎస్ సురేష్, ఎంపీడీఓ దివాకర్, గ్రేడ్ 1 పంచాయతీ కార్య దర్శులు యు.హిదయాతుల్లా, ప్రవీణ్ బాబు, అధికా రులు,ప్రజాప్ర తినిధు లతో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్,మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా సుమారు 500 పైచిలుకు గ్రామాల్లో మరియు మున్సిపాలిటీలలో ఒకేసారి ఏక్ దిన్.. ఏక్ ఘంట.. ఏక్ సాథ్, కార్యక్రమాన్నినిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం ఒకరోజు చేయ వలసి నది కాదని, మన ఇంట్లో మనం ఎలా శుభ్రం చేసుకుం టామో.. అలా గే మన పరిసరాలను కూడాపరిశుభ్రంగాఉ ంచుకో వాలని, ఇది ప్రభుత్వం మాత్రమే కాదు మన అందరి బాధ్యత అన్నారు. ప్రతిరోజు ఒక గంట, కొంత సమయం ఇంట బయట కూడా శుభ్రం చేసుకోవాలని, పరిశుభ్రత చేయడం లో మున్సిపల్ వర్కర్లకు ప్రజలు కూడాస హకారం అందించాలన్నారు. మన జిల్లా వ్యాప్తంగా 3 లక్షల మొక్కలను నాటడం జరిగింది, నాటడమే కాదువా టినిపరిరక్షించాలన్నారు. సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛత హీసేవాకార్యక్రమంలో భాగంగా 15 రోజులు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. ప్రజలు అందరూ స్వచ్ఛత హీ సేవా.. స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో విరివిగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈసందర్భ ంగా పర్యా వరణహిత బట్ట బ్యాగులు పంపిణీ చేశారు. అనంతరం ప్రజలతో మమేకమై కలెక్టర్ చీపురు పట్టి పరిసరాలను శుభ్రం చేసి చెత్తను ఏరవేశారు. అంతకు మునుపు పిల్లి గుండ్ల కాలనీ, కక్కలపల్లె కాలనీ గ్రామ పంచాయతీ సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన వైద్య శిబిరం, సంపూర్ణ పోషన్ అభియాన్ కింద పౌష్టికాహార మా సోత్స వాల స్టాల్‌ను కలెక్టర్,సందర్శించి ,పారిశుధ్య కార్మికులతో మాట్లాడి వివరాలు తెలుసుకుని పారిశుధ్య నిర్వహణసక్రమం గానిర్వహించాలని పేర్కొ న్నారు. అక్కడే మొక్కను నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అం దరితో కలిసి స్వచ్ఛత హీ సేవా ప్రతిజ్ఞ చేశారు. అనంతరం పం చాయతీ కార్మికులకు దసరా సరుకులు పంపిణీచే శారు.

ఈకార్యక్రమంలో సర్పంచ్ తేజస్విని చంద్రమోళి, రాష్ట్రబ్యా టిఫికేషన్, కార్పొరేషన్,డైరెక్టర్, లక్ష్మీ ఎదేవి, తహసిల్దార్ మోహన్ కుమార్, డిడిఓ నాగ శివలీల,ఎంపీడీవో దివా కర్, డాక్టర్,మనోజ్,గ్రేడ్1పం చాయతీకార్యదర్శులుయు.హిదయతుల్లా, ప్రవీ ణ్ బాబు, మండల కన్వీనర్ సూర్యనారాయణ, మాజీ జెడ్పిటిసి వేణు గోపా ల్, మాజీ మండల కన్వీనర్ జయకృష్ణ, నాయకులు కార్యకర్తలు, ప్రజలు, అయా శాఖల, అధికారులు, పంచాయతి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిసిన ఎన్‌వి నారాయణ

శింగనమల, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

వైఎస్ఆర్సిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని గురువారం తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో వైఎస్ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధి ఎన్‌వి నారాయణ ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆలూ రు సాంబశివారెడ్డి ఆధ్వర్యంలో మర్యా దపూర్వకంగా తన కుటుంబ సభ్యులు భార్య రమాదేవి, కుమారుడు సాఫ్ట్వేర్ ఇంజనీర్ నవీన్ కుమార్, కోడలు సాఫ్ట్వేర్ ఇంజనీర్ శ్రావణి కలిశారు. అనంతరం ఎన్‌వి నారాయణ మాట్లాడుతూ..తమ నాయకుడిని కలవడం చాలా సంతోషంగా ఉందన్నారు.



వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డితో ఎన్‌వి నారాయణ కుటుంబ సభ్యులు



# ఖాజా నగర్‌లో చౌడేశ్వరి దేవి అమ్మవారు



చౌడేశ్వరి మాతకు పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం కల్చరల్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

నగరంలోని బసా ్టండ్ సమీ పంలోని ఖాజానగర్‌లో నారా యణ జూనియర్ కాలేజీ పక్కన భక్తులు నవరాత్రి ఉత్స వాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా గురువారం సాయంత్రం చౌడేశ్వరి మాతను వైభవంగా అలంకరించి పూజలు నిర్వహించారు. నవరాత్రి ఉత్స వాలు ముగిసే వరకూ ప్రతిరో జూ పూజలు నిర్వహించి సా యంత్రం తీర్థ ప్రసాదాలు పంపిణీ చేస్తున్నారు.

# స్కేటింగ్‌లో సత్తా చాటిన చిన్నారి

అనంతపురం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

అనంతపురంలో ఈ నెల 22 నుంచి 24 వరకు నిర్వహించిన 37 వ ఇంటర్ డిస్టిక్ స్కేటి ంగ్ ఛాంపియన్ షిప్ లో అనంతపురం నగరానికి చెందిన బండి ముత్యాలు, రోహిణి ల కుమార్తె చిన్నారి బండి జయ సూర్యమ్మ సత్తా చాటి మెడల్స్ సాధించింది.చిన్నారి టోర్నమెంట్ లో ఉత్తమ ప్రతిభ కనబరచి గోల్డ్ మెడల్,సిల్వర్ మెడల్ సాధించింది.ఈ సందర్భంగా కోచ్ పూజారి నాగేంద్ర,పలువురు క్రీడా ప్రముఖులు చిన్నారి జయసూర్యమ్మ ను అభినందించారు.




పతకాలతో జయసూర్యమ్మ

# జోరుగా సాగుతున్న అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణ పనులు



కుందుర్పి, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

కుందుర్పి మండల కేంద్రంలో నూతనంగా నిర్మాణం చేపడుతున్న అయ్య ప్ప స్వామి ఆలయ నిర్మాణ పనులు జోరుగా సాగుతున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు గురువారం మీడియాకు తెలిపారు. వారు మాట్లాడుతూ ఇప్పటికే ఆలయ ముఖద్వారాలు, గోడ నిర్మాణ పనులు కొనసాగుతున్నా యని చెప్పారు. అయ్యప్ప స్వామి భక్తులు ఇచ్చే విరాళాల సహాయంతో ఆలయాన్ని నిర్మాణం చేపడుతున్నా మన్నారు. నవంబర్ మాసం ముగిసే సమయానికి ఆలయ నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు సన్నాహాలు చేస్తున్నా మని, ఆలయ పైకప్పు భాగం పనులు పూర్తి కావాల్సి ఉండగా ఇందుకు లక్షలాది రూపాయలు ఖర్చు అయ్యే అవకాశం ఉందని విరాళాలు ఇచ్చేందుకు దాతలు ముం దుకు రావాలని వారు కోరు చున్నారు. ప్రతి ఒక్కరూ సహకరించి అయ్యప్ప స్వా మి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ సభ్యులు ఆకాంక్షిస్తున్నారు.